

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

- జగిత్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- రాజకీయ పార్టీలో సమావేశం

6లో...



ధర్మపురిలో గెలుపెవరిదో?

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ
- చేరికలపై ప్రధాన పార్టీల దృష్టి
- గ్రామాల్లో పోటాపోటీ ప్రచారం

6లో...


చొప్పదండి బీఆర్ఎస్‌లో 'కొత్త' జోష్.!

- బీఆర్ఎస్‌లో జయపాల్‌రెడ్డి చేరిక
- గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- సుంకెకు పెరగనున్న పలు వర్గాల మద్ధతు

5లో...

ఉదయం ఓ పార్టీలో.. మధ్యాహ్నం మరోపార్టీలో..

- మునుగుతున్న బీజేపీ పార్టీ
- సక్సెస్ అవుతున్న గులాబీ ఆపరేషన్ ఆకర్ష్
- నేతల మెడలో మారుతున్న కండువాల రంగు



శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల్లో టికెట్ల కేటాయింపు కొన్ని పార్టీల్లో అసంతృప్తి నెలకొంది. దీంతో అనేకమంది పార్టీలు మారుతున్నారు. బీఆర్ఎస్ ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహిస్తున్నది. సిరిసిల్ల నియోజకవర్గంలో మాత్రం బీజేపీ పార్టీ మునిగిందనే చెప్పుకోవచ్చు. నేతలు కార్యకర్తలు పార్టీలు మారుతున్నారు. అనేకమంది బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల్లో చేరుతున్నారు. నేతల మెడలో ఉదయం ఓ రంగు కండువా ఉంటుండగా మధ్యాహ్నం మరో రంగు కండువా వేసుకుంటున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేతలు పొద్దున రాజీనామాలు మధ్యాహ్నం మరో పార్టీలో చేరికలు కనిపిస్తున్నాయి.

నవతెలంగాణ – సిరిసిల్ల రూరల్

2లో...

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు జరగాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి

నవతెలంగాణ – కరీంనగర్ : రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను చొప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ మెటీరియల్, ర్యాండమైజేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కరీంనగర్, చొప్పదండి నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించారు. పోలింగ్, కౌంటింగ్ లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్వోలు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కోసం కళాశాలలో ప్రవేశం, బయటకు వెళ్లేదారి, పార్కింగ్ లలో సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డీఓ కే.మహేశ్వర్, తహశీల్దార్లు రమేష్, రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి

మూడు జిల్లాలు.. నాలుగు డివిజన్లు

త్రిముఖ పోటీలో మానకొండూర్ ఓటర్లు ఎటువైపు?



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2009లో నియోజక పునర్విభజన అనంతరం ఏర్పడిన మానకొండూర్ నియోజకవర్గం కేవలం కరీంనగర్ జిల్లాలోనే ఉండేది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మూడు జిల్లాలకు.. నాలుగు రెవెన్యూ డివిజన్లకు.. ఆరు మండలాలకు పరిమితమైంది. పదిహేనేళ్ల మానకొండూర్ నియోజకవర్గంలో రెండు పార్టీలు, ఇద్దరు అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. 2023లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలు మానకొండూర్ నియోజకవర్గానికి చివరి ఎన్నికలు కాగా.. ఏ పార్టీ జెండా ఎగురుతుందో.. ఎవరు విజయకేతనం ఎగురవేస్తారో వేచి చూడాల్సిందే..

- నవతెలంగాణ, తిమ్మాపూర్

మిగతా 4లో..

కాంగ్రెస్‌లో బీజేపీ ఎస్టీ మండల ఉపాధ్యక్షుడి చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల బిజెపి ఎస్టీ మండల మోర్చా అధ్యక్షుడు గుగులోతు అనిల్ నాయక్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి అనిల్‌కు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గిరిజనుల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. అనిల్‌తో పాటు బుగ్గ రాజేశ్వర తండాకు చెందిన నునావత్ యాదగిరి, దుమాల గ్రామానికి చెందిన మల్యాల రమేష్, టిఆర్ఎస్ పార్టీ నుండి అజ్మీర్ లాల్ సింగ్, నాయక్‌లను పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల కృష్ణ, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు సూడిద రాజేందర్, యవజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజునాయక్ పాల్గొన్నారు.

'ప్రతి దాడి చేస్తాం.. ఖబర్దార్..'


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : చూస్తూ ఊరుకోం దాడులకు ప్రతిదాడి చేస్తాం ఖబర్దార్ అంటూ కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జెడ్పీటీసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంఎల్యే బరిలో ఉన్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన నిందితుడు కాంగ్రెస్ పార్టీకి చెందినవాడిని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణరెడ్డి, ఎంపిటిసి ఎనగందుల అనసూయ పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-వేములవాడ: పట్టణంలోని సాయినగర్, బోనలవాడ, కోరుట్ల బస్ స్టాండ్ ఏరియాల్లో నిర్వహించి న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో కార్యక్రమం లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత,బడుగు,పేద,బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగాలంటే అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు.

జానపద నృత్య పోటీలో మెరిసిన వీర్నపల్లి విద్యార్థులు



నవతెలంగాణ - వీర్నపల్లి : రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళ వారం ప్రపంచ జనాభా దినోత్స వం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపెట స్కూల్ జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలో 9తరగతి విద్యార్థులు చాట్ల రక్షయ, పులి స్పందన, పిట్టల రేష్మ, కొలకాని దాక్షయాని , పొన్నం భవిత జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యారు. ఎంపికైన విద్యార్థులకు 1500 నగదు బహుమతి అందించారు. గైడ్ టీచర్ తిరుపతి నీ, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవి, తిరుపతి, శ్రీనివాస్, రమేష్, దేవేందర్ ఎస్ ఎం సి చైర్మన్, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

ఎస్ఇఆఎస్ ఎగ్జామ్ శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ - వీర్నపల్లి : మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాస్ అధ్వర్యంలో స్టేట్ ఎడ్యుకేషన్ అచ్చివ్మెంట్ సర్వే ఎగ్జామ్‌పై పిల్డ్ ఇన్వెస్గేటర్ శిక్షణ అందించారు. పరీక్ష పై రాష్ట్ర అర్ పీ మనోహర్ రెడ్డి, ఎ సి జి ఇ వెంకటేశ్వర్ రావు, మండల సి ఇ ఎ ఎస్ కో ఆర్డినేటర్ రవి అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నీలిమ, తిరుపతి, ప్రవీణ్, సంజీవ్, అరవింద్, సంపత్, కళావతి పరీక్ష నిర్వాహకులు ఉన్నారు.

ఉదయం రాజీనామా.. మధ్యాహ్నం మరో పార్టీలో చేరిక

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న రాజీనామాల పరంపర

రాష్ట్ర మంత్రి కే తారకరామారావు ఇతర పార్టీల నేతలపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీలో ప్రజల్లో ఎవరికి ఎంత బలం ఉందో గుర్తిస్తూ వారితో మాట్లాడుతూ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నాడు. ఇటీవల బీజేపీ నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి రమాకాంతరావు, రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ అన్నల్దాస్ వేణు, బీజేపీ మండల అధ్యక్షులు సురువు వెంకటి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర విష్ణులతోపాటు అనేకమంది మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రధానంగా వరంగల్ జిల్లాకు చెందిన రాణి రుద్రమరెడ్డికి సిరిసిల్ల బీజేపీ టికెట్ ఇవ్వడంతో ఉన్న కాస్తో కూస్తో కమల దళం ఇతర పార్టీల్లో చేరుతున్నట్టు వెల్లడైంది. సిరిసిల్లలోని కొంతమంది న్యాయవాదులు మంత్రి కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. ఇంకా బీజేపీలో రాజీనామా చేస్తూ మరో పార్టీలోకి చేరేలా ఇటీవల రాజీనామా చేసిన నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. బీజేపీలో పనిచేసిన వేములవాడ మండలంలోని ఎంపీపీ బండ మల్లేశం, జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు.కాంగ్రెస్ నేత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొండ ప్రతాప్ బీఆర్ఎస్‌లో చేరారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి మాజీ కౌన్సిలర్ ఎల్లే లక్ష్మీనారాయణ, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ఇల్లంతకుంట ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మాధవరెడ్డి, గుడిసెల ఐలయ్య, రాఘవరెడ్డి, ఒగ్గు బాలరాజు యాదవ్, కట్ల కనకమ్మ, బత్తిని సంపత్, విన్నపల్లి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు మల్లేషం, వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి సింగిల్విండో చైర్మెన్ పుల్కం మోహన్, రుద్రంగి బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అల్లూరి రాజిరెడ్డితో పాటు అనేకమంది నేతలు కార్యకర్తలు చేరారు. ఇలా చేరికల పరంపర కొనసాగుతోంది.

అసంతప్తులకు బుజ్జగింపులు

అధికార టీఆర్ఎస్ పార్టీలో అనేకమంది అసంతృప్తులను బుజ్జగించే పనిలో మంత్రి కేటీఆర్ ఉన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరుతూ అసంతృప్తిగా ఉన్న వారిని పిల్చుకొని మాట్లాడుతున్నారు. సిరిసిల్ల పట్టణంతోపాటు ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి గంభీరావుపేట ముస్తాబాద్ తంగళ్ళపల్లి మండలాల్లోని కొంతమంది నేతల వల్ల ద్వితీయ శ్రేణి టీఆర్ఎస్ నాయకులు అసంతృప్తి వెల్లబుచ్చుతున్నారు. దీంతో ఏకంగా మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గంలోని కొంతమంది నేతలు ఈ ఐదేళ్లపాటు ద్వితీయ శ్రేణి నేతలను పట్టించుకోకపోవడంతో ఎన్నికల్లో మంత్రికి కొంత ఇబ్బంది కనిపించింది. అది గ్రహించిన మంత్రి తానే రంగంలోకి దిగారు. ప్రస్తుతం కొంత అనుకూల పరిస్థితి కనిపిస్తున్నది. అలాగే బీజేపీలో అసంతృప్తి జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. అసంతృప్తులు ఇతర పార్టీలోకి వెళ్తున్నారు. అంతేకాకుండా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఉన్న లగిశెట్టి శ్రీనివాస్ తనకు టికెట్ రాకపోవడంతో ఇంకా ప్రయత్నాలు చేస్తూ ఒకవేల రాకపోతే బీజేపీ పార్టీ రెబెల్‌గా పోటీ చేస్తానని చెబుతున్నాడు. అలాగే సిరిసిల్ల పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పత్తిపాక సురేష్, సిరిసిల్ల శాసనసభకు పోటీ చేయడానికి యువతను ఆకర్షించుకుంటున్నాడు. బహుజన వాదంతో బీఎస్పీ నుంచి పోటీ చేయడానికి ముందుకు వచ్చిన న్యాయవాది పిట్టల భూమేష్ నియోజకవర్గంలోని ప్రచారం చేస్తూ ముందుకు వెళు న్నాడు. అలాగే సిరిసిల్ల కళాశాల మైదానంలో నవంబర్ 1న బీఎస్పీ అధినేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడానికి అన్ని సిద్ధం చేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నుంచి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము పోటీ చేయడానికి సిద్ధమయ్యాడు. ఇలా అభ్యర్థులు పోటీ చేస్తూ ప్రచారంలో ముందుకు వెళ్తే పట్టణంలో ఓట్లు చీలే అవకాశం కనిపిస్తున్నది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు కొంత ఇబ్బంది కలగనుందని రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు.

బాలికలు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

బాలల పరిరక్షణ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ ధనలక్ష్మి



నవతెలంగాణ-కరీంనగర్ : బాలికలు లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా ముందుగా సాగాలని బాలల పరిరక్షణ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ ధనలక్ష్మి అన్నారు. ప్రపంచ బాలికా దినోత్సవం-2023 కార్యక్రమాన్ని మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడబ్లూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ..బాలికలు విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్ని అవరోధాలనైనా అధిగమించాలని సూచించారు. ప్రతి రంగంలోనూ ముందంజలో ఉంటూ అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేసుకోవద్దని, ఒకవేళ తల్లిదండ్రుల నుంచి అలాంటి ఒత్తిడి వస్తే మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. బాలికలకు విద్య ఎంతో ముఖ్యమని, తప్పకుండా ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేయాలని సూచించారు. బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, కరాటే విన్యాసాలు, గీతాలాపలను ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన బాలికలకు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ తరపున బహుమతులు అందజేశారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు శేఖర్, రాధ, అర్చన, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, జీసీడీఓ కృపారాణి, సీడీపీఓలు సబితా కుమారి, కస్తూరి, ఉమారాణి, డీసీపీఓ శాంత, డీహెచ్ఈడబ్లూ కో-ఆర్డినేటర్ శ్రీలత, సంపత్ పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రాజన్న సిరిసిల్ల
బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడండి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్
- దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతుకులు కొనసాగిస్తున్నారు
- రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి
- అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు


సమావేశంలో మాట్లాడుతున్న వినోద్ కుమార్

నవతెలంగాణ - వేములవాడ :
దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా అమలవుతున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. వేములవాడ పట్టణంలోని రాజశ్రీ గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన వేములవాడ పట్టణ, వేములవాడ రూరల్, అర్బన్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాలకు చెందిన దివ్యాంగులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వినోద్ కుమార్, రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి.. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉండే కేంద్ర నీతి ఆయోగ్ గుర్తించి అనేక అవార్డులు, రివార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్లమెంట్లో, బయట కేంద్రంలోని బీజేపీ మంత్రులు పలుమార్లు ప్రశంసించారని తెలిపారు. సీఎం కేసీఆర్ చేతల వ్యక్తి అని.. మాట ఇస్తే సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు పడినట్లేనన్నారు. సీఎం కేసీఆర్ మాట.. సంక్షేమానికి బాట.. అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి.. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దివ్యాంగులందరూ ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో బతుకులు కొనసాగిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ దేశంలోని చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్ రూ.200, కర్ణాటకలో రూ.1100, రాజస్థాన్లో రూ.750, గుజరాత్లో రూ.300 అందిస్తే తెలంగాణలో మాత్రం రూ.4వేలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో రూ.4వేలు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతుందని, మరి వారు పాలనలో ఉన్న ఇతర రాష్ట్రాలలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేవలం ఓట్ల కొరకే మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారు తప్పితే దివ్యాంగులపై వారికి ఎలాంటి ప్రేమ లేదన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న తనకు దివ్యాంగులందరూ అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పట్టణ కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ బిర్యానీ 140.. మటన్ బిర్యానీ 180

- అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ఖరారు
- గరిష్ఠంగా చేయాల్సిన వ్యయం 40 లక్షలే
- జాబితా విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎన్నికల అధికారులు ఖరారు చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ నేతృత్వంలో కమిటీ దేనికి ఎంత వ్యయం చేయాలో సూచించింది. అభ్యర్థులు గతంలో తమ ఖర్చులను తక్కువగా చూపించే వారు. ఈ సారి ఎన్నికల అధికారులే ధరల జాబితాను రెడీ చేశారు. దాని ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించనున్నారు. నీళ్ల ప్యాకెట్ నుంచి సభలు, సమావేశాలు ఏర్పాటు చేసే హోర్డింగ్స్, బెలూన్స్, ఎల్ఈడీ తెరలకు సైతం ధరలను నిర్ణయించారు. చికెన్ బిర్యానికి రూ.140, మటన్ బిర్యానీకి రూ.180లు ఎన్నికల కమిషన్ ధరను నిర్ణయించింది. ఈ సారి ఎన్నికల వ్యయాన్ని కూడా ఈసీ పెంచింది. అభ్యర్థి ఖర్చుల వ్యయం గరిష్ఠంగా రూ.28 లక్షలు ఉండగా, దానిని ఈసారి రూ.40 లక్షలు చేసింది.

దాతల సహాయం కోసం ఎదురుచూపు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రానికి చెందిన రోడ్డ శ్రీకాంత్ ఆపన్న హస్తం కోసం సాయ మందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. బాధితుడు ఫిస్టులా కోసం ఆపరేషన్ చేయించుకోగా మూత్రనాళం పాడైంది. ప్రైవేట్ హాస్పిటల్‌లో మూడుసార్లు చికిత్స చేయించుకున్నా ఆపరేషన్ వికటించింది. హాస్పిటల్‌లో చికిత్స పొందడానికి ఇప్పటివరకు మూడు లక్షల ఖర్చు అయ్యిందని, మరో 10లక్షల అవసరమని వైద్యులు చెప్పడంతో ఏం చేయాలో ఆ కుటుంబానికి తెలియని పరిస్థితి. కష్టపడితేనే రోజు గడిచే కుటుంబానికి అంత పెద్ద మొత్తం సమకూర్చుకోవడం కష్టతరం. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాంత్ ఆర్ఎంపీ వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శ్రీకాంత్‌కు భార్య జయ , కొడుకు శ్రీ చరణ్, కూతురు శ్రీహిత ఉన్నారు. భార్య జయ కూలి పని చేస్తూ కుటుంబం వెల్లదిస్తోంది. అంత డబ్బు పెట్టి చికిత్స చేయించే స్తోమత తమకు లేదని దాతలు ఎవరైనా దయ తలచి సాయం చేయాలని వేడుకుంటున్నారు. సాయం చేయాలనుకునే దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి శ్రీకాంత్ ను కాపాడాలని వారు కోరుతున్నారు.


చికిత్స పొందుతున్న శ్రీకాంత్


బీఆర్ఎస్‌లో చేరికలు


టిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

నవతెలంగాణ - కొనరావుపేట : బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో మండలంలోని నిమ్మపల్లి, గొల్లపల్లి గ్రామాలకు 30మంది యువకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు గెలుపు కొరకు పార్టీలో నూతనంగా చేరిన వారు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కోనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, యువజన విభాగం మండల అధ్యక్షుడు ముష్ణం జీవన్‌గౌడ్, గుంటి నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - బోయినిపల్లి : మండలంలోని గుండన్నపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ డీసీయంయస్ చెర్మెన్ ముదుగంటి సురేందర్, మండల అధ్యక్షుడు కె.కొండయ్య, ఎంపీపీ వేణు గోపాల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొనుకటి లచ్చిరెడ్డి,నాయకులు అమిత్ కుమార్ పాల్గొన్నారు.



అధికారంలోకి రాగానే రూ400కే వంట గ్యాస్

- ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల బీమా
- చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్

నవతెలంగాణ - చొప్పదండి : మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ.400కే వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్ అన్నారు. చొప్పదండి మండలంలోని భూపాలపట్నం, వెదురు గట్ట, కొలిమి కుంట, చాకుంట గ్రామాలలో మంగళవారం సుంకే రవిశంకర్ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల బీమా అందిస్తామన్నారు.కాంగ్రెస్ బీజేపీ పార్టీలు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండి అన్నారు. అభివృద్ధి చేసేటోన్ని అందుబాటులో ఉండేటోన్ని మరొకసారి దీవించండని కోరారు. స్థానిక బిడ్డనైన తనను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానన్నారు. గతంలో స్థానికేతర్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. ఎన్నికల ముందు వచ్చి తరువాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దుకోబోతోందన్నారు. గతంలో నెర్రెలు బారిన నేలలు, బీడు భూములు కనిపించేవి కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ సంకల్పంతో ఎటు చూసినా పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్

భారత జర్మని సంయుక్త ప్రాజెక్టు..

- "వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ సమతుల్యత"..
- ప్రారంభించడానికి జర్మనీలోని బెర్లిన్‌లో ఒప్పందం..

నవతెలంగాణ - వేములవాడ : భారత్ జర్మనీ సంయుక్త ప్రాజెక్టు వాతావరణ మార్పులను అనుకూలంగా వ్యవసాయ సమతుల్యతన ప్రారంభించడానికి జర్మనీలోని బెర్లిన్‌లో మంగళవారం ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందానికి జరిగిన చర్చలలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ప్రధాన సలహాదారులు శాసనసభ్యులు డా. చెన్నమనేని రమేష్ బాబు, జర్మని పరిశోధనల కేంద్రమయిన ఫ్రౌఅన్ హెూఫర్ నుంచి ప్రధాన సంచాలకులు డా. సబస్తియన్ బొస్సె పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు సమన్వయకర్తగా డా.రఘు చలిగంటి కీలక పాత్ర పోషించారు. "వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ సమతూల్యత"ను నూతన విధానాల ద్వారా అంటే సంఖ్యల ఆధారిత సమాచారం (డేటా) తో తగు పరిష్కారాలను చూపించి రైతులకు ఆచరణయోగ్యం చేయడం దీని లక్ష్యం. ప్రస్తుతం తెలంగాణతో అంటే 2021నుంచి 2025వరకు జర్మని వ్యవసాయ మంత్రిత్వ శాఖ విత్తన రంగంలో పరిశోధన ప్రపంచ విస్తరణ కార్యక్రమంలో విజయవంతంగా సహకరించుకుంటున్నాయి. దీని ఆధారంగా వ్యవసాయోత్పత్తుల మార్కెటింగు వ్యవస్థలను బలపరచడానికి మరో ప్రాజెక్టు అమలుపై కూడా చర్చలు జరుగుతున్నాయి తెలిపారు. మొదటి దశలో డిసంబరు 2023 నుంచి ఒక మిలియన్ యూరో నిధులతో ప్రారంభం కానున్న ఈ వాతావరణ మార్పుల ప్రాజెక్టు జర్మనీ వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒకవైపు, తెలంగాణ వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరోవైపు ప్రోత్సహిస్తుండగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని వ్యవసాయాధారిత పరిశోధనల కేంద్రం జర్మనీలోని పరిశోధనల కేంద్రమైన ఫ్రౌఅన్ హెూఫర్ అమలుచేయబోతున్నాయి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే రమేష్‌బాబు మీడియా ద్వారా తెలియజేశారు.


జర్మనీలోని బెర్లిన్ లో ఒప్పందం చేసుకుంటున్న రమేష్ బాబు.

ఇంటింటా ప్రచారంలో ఆది శ్రీనివాస్

నవతెలంగాణ - చందుర్తి : నేను లోకల్ వ్యక్తిని ఒకసారి అవకాశం ఇవ్వండి అని కాంగ్రెస్ అభ్యర్థి అది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జోగాపూర్ గ్రామంలో ప్రచారంలో లో భాగంగా ఆయన ఓటర్ల తో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడి నా ప్రజల మధ్య ఉన్న వ్యక్తి ని మీకు అందు బాటులో ఉంటాను అని అన్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు చింత పంటి రామస్వామి,గుంటి మల్లేశం,మ్యాకల పార్శారం తదితరులు ఉన్నారు.మ్యాకల.గణేష్,ధర్మపురి శ్రీనివాస్, బొజ్జ మల్లేశం, దూది శ్రీనివాస్, బాలు,రాజేందర్.పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఓటర్ల తో మాట్లాడుతున్న అది శ్రీనివాస్

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు..


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు..

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస్ నివాసంలో భారతరత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 36వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మహిళ దేశ ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూములు ఇల్లులు పంపిణీ చేసిన ఘనత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన ఘనత ఇందిరాగాంధీ కుటుంబానికి దక్కుతుందని దేశ ప్రజలు ఇందిరా గాంధీ చేసినటువంటి సేవలు మరువలేనివని ఆయన వ్యాఖ్యానించారు. ఇందిరాగాంధీ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు ఉన్నారు.

తెలుగు తమ్ముళ్ల ముకుమ్మడి రాజీనామాలు..

పార్టీ కోసమే 30ఏళ్లుగా పనిచేసిన టీటీడీపీ నాయకులు

నవతెలంగాణ - వేములవాడ : తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కృషి చేసిన తెలుగు తమ్ముళ్లు మంగళవారం ఒకేసారి 22మంది వారి శాశ్వతసభ్యత్వానికి రాజీనామా చేశారు. 30సంవత్సరాలుగా తెలుగుదేశం ఉన్నతి కోసం చురుకైన కార్యకర్తలుగా పనిచేసిన నాయకులు నేడు తెలుగుదేశానికి రాజీనామా చేయడంతో వేములవాడలో తెలుగుదేశం ఖాళీ అయిపోయింది. రాజీనామా చేసిన వారిలో పులి రాంబాబు గౌడ్, ముంజ ఉమేందర్ గౌడ్, ముప్పిడి శ్రీధర్, ఎండి వాలి మహమ్మద్, రవీందర్, నందిపేట రమణ యాదవ్, రామస్వామి, వెంకటేశం, తిరుపతిరెడ్డి, శంకర్, రమేష్, అంజయ్య గౌడ్‌తోపాటు మరి కొంతమంది పార్టీని వీడారు.


రాజీనామా పత్రాన్ని చూపుతున్న తెలుగు తమ్ముళ్లు

మూడు జిల్లాలు.. నాలుగు డివిజన్లు

త్రిముఖ పోటీలో మానకొండూర్ ఓటర్లు ఎవరివైపో

నవతెలంగాణ - తిమ్మాపూర్ :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2009లో నియోజక పునర్విభజన అనంతరం ఏర్పడిన మానకొండూర్ నియోజకవర్గం కేవలం కరీంనగర్ జిల్లాలోనే ఉండేది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మూడు జిల్లాలకు.. నాలుగు రెవెన్యూ డివిజన్లకు.. ఆరు మండలాలకు పరిమితమైంది. పదిహేనేళ్ల మానకొండూర్ నియోజకవర్గంలో రెండు పార్టీలు, ఇద్దరు అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. 2023లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలు మానకొండూర్ నియోజకవర్గానికి చివరి ఎన్నికలు కాగా.. ఏ పార్టీ జెండా ఎగురుతుందో.. ఎవరు విజయకేతనం ఎగురవేస్తారో వేచి చూడాల్సిందే..

ఉమ్మడి రాష్ట్రంలో మానకొండూర్ నియోజకవర్గం 2009లో కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కలయికతో ఏర్పడింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం... జిల్లాల సంఖ్యను పెంచడంతో మూడు ముక్కలుగా మానకొండూర్ చీలిపోయింది. మూడు జిల్లాలైన కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట పరిధిలోకి వెళ్లిన నియోజకవర్గం కరీంనగర్, హుజురాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట రెవెన్యూ డివిజన్లకు పరిమితమైంది. నియోజకవర్గంలోని బెజ్జంకి మండలం రెండుగా చీలి బెజ్జంకితోపాటు అదనంగా గన్నేరువరం నూతన మండలంగా ఏర్పడింది. కరీంనగర్ జిల్లాలోని రెవెన్యూ డివిజన్ పరిధిలో తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండలాలు ఉండగా, హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో శంకరపట్నం మండలం కొనసాగుతోంది. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇల్లంతకుంట, సిద్దిపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో బెజ్జంకి మండలాలున్నాయి. పోటీ చేసే పార్టీలైనా, అభ్యర్థులైనా ఎన్నికల నిబంధనల మేరకు అనుమతులు పొందాలంటే ఆయా సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారి నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. మానకొండూర్ నియోజకవర్గంలోని అభ్యర్థులు మాత్రం మూడు జిల్లాల్లోని నాలుగు సబ్ డివిజన్ అధికారుల వద్దకు తీరుగాల్సి ఉంటుంది. ఆయా మండలాల్లో అనుమతి కోసం సంబంధిత అధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. నియోజకవర్గంలో ఎవరు ఎక్కడ తిరిగినా అవసరాల నిమిత్తం మానకొండూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్దకు రావాల్సిందే. అనుమతులు పొందడానికే నాలుగు సబ్ డివిజన్ ఆఫీసుల చుట్టూ తిరుగాల్సి వస్తోందని అభ్యర్థులు చెబుతున్నారు.

నాలుగోసారి గెలుపెవరిదో...

మానకొండూర్ నియోజకవర్గంలో మూడు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి కాంగ్రెస్ పార్టీ, రెండు సార్లు టీఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేశాయి. మానకొండూర్ నియోజకవర్గానికి 2009లో జరిగిన తొలి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ టీఆర్ఎస్ అభ్యర్థి ఓరుగంటి ఆనంద్‌పై విజయం సాధించారు. అప్పుడు పోటీలో పీఆర్పీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సైతం ఉన్నారు. 2014లో తెంలగాణ ఏర్పాటు అయ్యాక జరిగిన సాధారాణ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్ కాంగ్రెస్ అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌పై గెలిచి గులాబీ జెండాను ఎగురవేశారు. అదే సమయంలో తెలుగుదేశం నుంచి కవ్వంపల్లి సత్యనారాయణ పోటీలో నిలిచారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌పై రెండోసారి టీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ విజయఢంగా మోగించారు. బీజేపీ నుంచి గడ్డం నాగరాజు పోటీలో నిలిచారు. అయితే ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న కవ్వంపల్లి సత్యనారాయణ సైతం మోహన్ కి మద్దతు తెలిపినా ఫలితం దక్కలేదు. 2023 నవంబర్ లో జరుగుతున్న ఎన్నికల్లో పార్టీలు సైతం అభ్యర్థులను ఖరారు చేశాయి. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ గా మారి తిరిగి రసమయి బాలకిషన్ ను అభ్యర్థిగా ప్రకటించింది. గతంలో వేర్వేరు పార్టీల నుండి పోటీ చేసిన కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. నాడు కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరెపల్లి మోహన్ బీఆర్ఎస్ పార్టీలో చేరి భంగపడి చివరకు బీజేపీ నుండి టిక్కెట్టును దక్కించుకున్నారు. మిగతా పార్టీలు, అభ్యర్థులు పోటీలో నిలుస్తున్నా పెద్దగా ప్రభావం చూపే అవకాశం కనిపించడం లేదు.

త్రిముఖ పోటీనే...

మానకొండూర్ నియోజకవర్గంలో గతంలో ద్విముఖ పోటీ ఉండేది. 2023లో జరుగుతున్న ఎన్నికల్లో మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు బలంగా ఉండడంతో త్రిముఖ పోటీ నెలకొంది. అధికార పార్టీకి చెందిన రసమయి హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బీజేపీ నుంచి బరిలోకి దిగి రెండోసారి ఎమ్మెల్యేగా కావాలనుకుంటున్నారు. అయితే మూడోసారి పోటీలో నిలుస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ బలమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తానే గెలుస్తాననే ధీమాతో ముందుకు సాగుతున్నారు. పార్టీల పరంగానైనా, అభ్యర్థుల పరంగానైనా మానకొండూర్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ కనిపిస్తోంది. ఇక్కడి ఓటర్లు మాత్రం రసమయికి హ్యాట్రిక్ అవకాశం ఇస్తారా... రెండోసారి మోహన్‌కి మద్దతిస్తారా... కొత్తగా కవ్వంపల్లికి పట్టం కడతారా అనేది డిసెంబర్ 3న తేలనుంది.

తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే..

హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్



నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్ : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలో రావాల్సిందేనని హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రాత్రి హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలోని ప్రణవ్ స్వగృహంలో వీణవంక మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో జంగంపల్లి గ్రామ వార్డు సభ్యులు రావణవేణ రజిత - కుమార్, వీరవేణ శంకర్, రావేణవేణ సాగర్, నరేష్, సమ్మయ్య, సమ్మయ్య, చినవేణ నరేష్, పిక్కాల సారయ్య, నిమ్మల రమేష్, నిమ్మల నవీన్, రావణవేణ అభిలాష్‌లతో పాటు సుమారు 100 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సరైన ధృవీకరణ పత్రాలు ఉంటేనే నగదు వెంట తీసుకెళ్లాలి

హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి



నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్ : అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సరైన ధృవీకరణ ప్రతాలు ఉంటేనే నగదు వెంట తీసుకెళ్లాల ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ శివారుంలోని పరిధిలోని పరకాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద ఏసీపీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేకుండా నగదు తీసుకువెళ్తున్న ఇద్దరినుంచి రూ.6లక్షల39వేల 500 సీజ్ చేశారు. ఆ డబ్బులను ఎలక్షన్ అధికారులు ఎస్-ఎస్‌టీ టీం సీజ్ చేసి ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీ కరీంనగర్‌కి అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా సరైన ధృవపత్రాలు లేకుండా రూ.50వేలకు పైబడి ఉండి ప్రయాణిస్తే వాటిని ఎన్నికల అధికారులు సీజ్ చేస్తారని తెలిపారు. ఈ తనిఖీల్లో టౌన్ సిఐ బొల్లం రమేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రీతి రిచర్డ్స్‌కు చోటు

నవతెలంగాణ-కరీంనగర్ :



తన చుట్టూ నిత్యం చూస్తున్న ప్రకృతి, జీవరాశులనే తన కలంతో రాస్తూ అద్భుతమైన కవితలు రాస్తున్న కరీంనగర్‌కు చెందిన ప్రీతి రిచర్డ్స్ తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదెంది. ఈ మేరకు అవార్డు అందుకున్నారు. గతంలో కూడా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ నోబల్ అవార్డుకు ఎంపికైంది. చిన్నప్పటి నుంచి తాను చూస్తున్న ప్రకృతి, జీవరాశులు, ప్రజల యొక్క జీవన విధానాలను నిశితంగా పరిశీలించి పాఠశాల స్థాయి నుంచే కవితలు రాయడం మొదలు పెట్టింది. తన ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించడం జరిగింది. ఇండియాతో పాటు మలేషియా, సింగపూర్, బంగ్లాదేశ్ కాపీరైట్స్‌ను కూడా సంపాదించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బుక్ పాటు విత్తనాలు పంపి మొక్కలు పెంచేలా ప్రోత్సహించినందుకు తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రీతి రిచర్డ్స్ పేరు నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

హామీలు అమలులో బీఆర్ఎస్ విఫలం

ఏఐసీసీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ క్రిస్టఫర్ తిలక్



నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్ : హామీలు అమలు చేయడంలో బీఆర్ఎస్ పూర్తి విఫలమైందని, ఏఐసీసీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి క్రిస్టఫర్ తిలక్ అన్నారు. మంగళవారం స్థానిక వెంకట సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కష్టపడితే ఫలితం దక్కుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన నిర్వాకం ఏంటో ప్రతి ఒక్కరికి తెలుసునని, పదిహేను రోజుల క్రితం నిర్వహించిన ఒక సర్వేలో 60 నుంచి 70 సీట్లు కాంగ్రెస్ గెలవడం ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు పథకాలను ప్రతి ఇంటా చేర్చాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రజలందరికి ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానన్నారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, హుజూరాబాద్ మండల, పట్టణ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, సొల్లు బాబు పాల్గొన్నారు.

బద్దిపల్లిలో గంగుల సతీమణి ప్రచారం

నవతెలంగాణ-కొత్తపల్లి :



కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ముందుగా గ్రామంలోని బీఆర్ఎస్ గ్రామ బూత్ కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ సతీమణి రజిత, ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, వైస్ ఎంపీపీ సతీమని ఉప్పు ప్రమీల, మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు దివ్య లు గంగుల కమలాకర్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచమల్ల మధు, ఉప సర్పంచ్ రాచమల్ల మనోజ్, మార్కెటింగ్ వైస్ చైర్మెన్ ఉప్పు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు తాండ్ర శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కునా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పుడే గుర్తింపు


జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్ :



విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన నిష్పక్షపాతంగా బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని ఏక్త దినోత్స ప్రతిజ్ఞను వివిధ శాఖల అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాధ్యతాయుతమైన ఉద్యోగిగా విధులను నిర్వహించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులనేవి సర్వసాధారణమైన విషయమని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అప్పుడే ఆ పనికి సరైన గుర్తింపు, న్యాయం చేకూరుతుందని తెలిపారు. చేసే ప్రతి పనిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల విధులను సమిష్టి కృషితో విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరును తీసుకువద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డీఓ కె.మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ జూడో పోటీలకు మానేరు విద్యార్థులు



నవతెలంగాణ - కరీంనగర్ : హన్మకొండ జిల్లాలో ఈనెల 1 నుంచి 3 వరకు జరుగనున్న 67వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్-14 బాల బాలికల జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. అక్టోబర్ 30న కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన బింగి మన్విత, పి.ఈశ్వర్, ఎల్.మల్లేశ్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను మానేరు విద్యాసంస్థల చైర్మెన్ కడారి అనంత రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. ఆత్మస్థైర్యానికి, ఆత్మవిశ్వాసానికి జూడో క్రీడ దోహదపడుతుందన్నారు. అలాగే మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కొత్త జయపాల్ రెడ్డి

- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక
- గెలుపునకు కృషి చేయాలని సీఎం సూచన

నవతెలంగాణ-కరీంనగర్ : కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన కొత్త జయపాల్ రెడ్డి మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. అభిమానులు, కార్యకర్తలు, మిత్రులతో కలిసి వందలాదిగా హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. మినిష్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, కొత్త జయపాల్ రెడ్డి అల్పాహారం చేసిన అనంతరం మంత్రి కాన్వాయ్‌లో తెలంగాణ భవన్‌కు వెళ్లారు. అక్కడ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కొత్త జయపాల్ రెడ్డికి సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కరీంనగర్, చొప్పదండి నియోజక వర్గాల్లో పార్టీని గెలిపించాలని కొత్త జయపాల్ రెడ్డికి ఆయన సూచించారు. కొత్త జయపాల్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని సీఎం కేసీఆర్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.


కొత్తను సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ, నాయకులు

పవర్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థికి బంగారు పతకం

నవతెలంగాణ - రామడుగు : పవర్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల గోపాలరావుపేటలో చదువుతున్న వేముల వివేక్ బంగారు పథకాన్ని సాధించాడు. హైదరాబాదు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 21వ తేదీ షేక్ పేటలో నిర్వహించిన బెంచ్ ప్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలలో 83 కేజీల విభాగంలో బంగారు పథకాన్ని గెలుచుకున్నాడు.అదేవిధంగా సబ్ జూనియర్ విభాగంలో తెలంగాణ స్ట్రాంగ్ మెన్ అవార్డు సాధించాడు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత,చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థిని వివేక్‌ను అభినందించారు.


విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

నిత్యవసర వస్తువులను అందజేస్తున్న గ్రామస్తులు

ఆపదలో ఆదుకునే అమ్మగా ఎమ్మెల్యే సతీమణి దీవెన

నవతెలంగాణ - చొప్పదండి : మండలంలోని మల్లన్న పల్లె గ్రామానికి చెందిన దుర్గం పూజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం సదరు కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సతీమణి సుంకే దీవన ఆపదలో ఆదుకునే అమ్మగా ముందుకు వచ్చి, ఆ కుటుంబ సభ్యులకు బియ్యం నిత్యవసర వస్తువులను గ్రామస్తుల తరపున అంద జెసి ఔదార్యాన్ని చాటుకున్నారు. సందర్భంగా గ్రామస్తులు మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సతీమణి దీవెనకు కృతజ్ఞతలు తెలిపారు.


మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సతీమణి దీవెన తరపున బియ్యం

వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని వివిధ గ్రామాలలో రైతుల సౌకర్యం కోసం వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం వద్ద రైతులు పోసిన దాన్యం రాశులను సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో అధికారుల నిర్లక్ష్యం తగదన్నారు. వరి కోతలు పూర్తయి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు నానాయాతనాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, నాయకులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

చొప్పదండి బీఆర్ఎస్‌లో 'కొత్త' జోష్.!

- బీఆర్ఎస్‌లో జయపాల్‌రెడ్డి చేరిక
- గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- సుంకెకు పెరగనున్న పలు వర్గాల మద్ధతు


కొత్తను సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ, నాయకులు

నవతెలంగాణ - గంగాధర : చొప్పదండి బీఆర్ఎస్‌లో 'కొత్త' జోష్ పెరిగింది. ప్రజలు, యువతలో క్రేజ్ ఉన్న నేతలు పలువురు ఆయా పార్టీలను వీడి ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌లో చేరుతుండడంతో చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో గల గులాబీ శ్రేణుల్లో నూతనోత్సవం కనిపిస్తున్నది. నిన్న, మొన్నటి వరకు కరీంనగర్ కాంగ్రెస్ టిక్కెట్టును ఆశించిన మైత్రీ గ్రూప్ చైర్మన్, గంగాధర మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్‌ను వీడి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొత్త చేరికతో కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఏ మేరకు బీఆర్ఎస్‌కు లాభం చేకూరుతుందో లేదోగాని, చొప్పదండి బీఆర్ఎస్‌కు మాత్రం పలు సామాజిక వర్గాల మద్ధతు పెరిగే అవకాశాలు లేకపోలేదు. 'కొత్త జయపాల్‌రెడ్డి' సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కరీంనగర్ జిల్లాలో తనకంటూ ఓ ప్రత్యేకతను, గుర్తింపును తెచ్చుకున్నారు. తన మిత్ర మండలి ద్వారా కరీంనగర్, చొప్పదండి నియోజక వర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొడిమ్యాల మండలాల్లో పలు సేవా కార్యక్రమాలను విస్తృత పరుచుకుని యువతలో మంచి క్రేజ్‌ను పెంచుకున్నారు. ఓ వైపు మైత్రీ గ్రూపు ఛానల్ చైర్మన్‌గా, మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపును తెచ్చుకున్న 'కొత్త' కొద్ది కాలంగా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. కొత్త జయపాల్‌రెడ్డి అనుచర వర్గం, మిత్ర మండలి సేవలు గంగాధర, కరీంనగర్, రామడుగు, చొప్పదండి, కొడిమ్యాల మండలాల్లో అధికంగా కనిపిస్తుంటాయి. ఈ దృష్ట్యా కొత్త ప్రభావం కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ కన్నా చొప్పదండి నియోజక వర్గంపైనే ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

కొత్త చేరికకు మద్ధతుగా బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరేందుకు హైదరాబాద్ వెళ్లిన కొత్త జయపాల్‌రెడ్డికి మద్ధతుగా ఆయన వెంట చొప్పదండి నియోజక వర్గంలోని పలు మండలాల నుండి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొత్తను ఆహ్వానిస్తూ గంగాధర మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్‌రావు, మాజీ జడ్పీటీసీ గునుకొండ బాబు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కర్ర బాపురెడ్డి, గట్టుభూత్కూర్ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. వీరితోపాటు చొప్పదండి, గంగాధర, రామడుగు, కొడిమ్యాల మండలాలకు చెందిన కొత్త అనుచర వర్గం, మిత్ర మండలి సభ్యులు, సర్పంచులు, పలు సామాజిక వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో ఆయనకు మద్ధతుగా హైదరాబాద్ వెళ్లిన వారిలో ఉన్నారు.

కొత్త చేరిక పట్ల సుంకె హర్షం

మైత్రీ గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ గూటికి చేరడం పట్ల ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. కొత్త బలం, బలగం వల్ల బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరుతుందని సుంకె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇద్దరం ఒకే మండలానికి చెందిన వారమని, తమ మధ్య స్నేహ సంబంధాలు ఉన్నాయని, ఈ దృష్ట్యా కొత్త జయపాల్‌రెడ్డి సంపూర్ణ మద్ధతు తనకు ఉంటుందని వివరించారు.

సుంకె పెరగనున్న సామాజిక వర్గాల మద్ధతు

గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి వాస్తవ్యుడైన కొత్త జయపాల్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరడం వల్ల ఆ పార్టీ చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు పలు సామాజిక వర్గాల మద్ధతు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొత్తకు నియోజక వర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొడిమ్యాలతోపాటు పలు ప్రాంతాల్లో మంచి పట్టు ఉంది. ఈ దృష్ట్యా తన సామాజిక వర్గంతోపాటు ఆయా మండలాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టే తన మిత్ర మండలి సభ్యుల మద్ధతు బీఆర్ఎస్‌కు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కరీంనగర్ కాంగ్రెస్ టిక్కెట్టును ఆశించి బబీజేపీని వీడి కాంగ్రెస్ గూటికి చేరిన కొత్త జయపాల్‌రెడ్డికి ఆ పార్టీలో టిక్కెట్టు దక్కే అవకాశాలు కనిపించకుండా పోయాయి. దీంతో తన రాజకీయ గురువైన మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి వెంట వెళ్లడమే మేలనుకుని కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ గూటికి చేరడం వంటి అనూహ్య పరిణామాలు చొప్పదండి బీఆర్ఎస్‌కు కలిసి వస్తుందని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు.

ఇందిరాగాంధీ సేవలు దేశానికే ఆదర్శం

- కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి.
- 40ఏళ్ల తర్వాత హుజరాబాద్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్
- పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - ఇల్లందకుంట : భారత మాజీ ప్రధాని స్వర్గీయా ఇందిరా గాంధీ సేవలు ఆదర్శనీయమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరా గాంధీ గరిబ్ హఠావో, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయం, హరిత విప్లవం, 20 సూత్రాల పథకం లాంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మెనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 40 ఏళ్ల తర్వాత హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం మండలంలోని రాచపల్లి, శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన యువకులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఇంగిలె రామారావు, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కోడం రామ, ఉప సర్పంచ్ దంసాని తిరుపతి,వంగ రామకష్ణ, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్ పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్

నవతెలంగాణ - హుజూరాబాద్‌టౌన్ : భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయా ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పట్టణ, సీనియర్ నాయకులు గూడూరి స్వామి రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలేటి సుశీల, మండల, పట్టణ అధ్యక్షులు కొల్లూరి కిరణ్,, సొల్లు బాబు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్సర్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, నాయకులు పాల్గొన్నారు.


హుజూరాబాద్ టౌన్: నివాళ్ళర్పిస్తున్న వొడితెల ప్రణవ్

బెయిన్‌స్ట్రోక్ వచ్చిన వారికి అందుబాటులో ఆధునాతన వైద్యం

- ఆరోగ్య సమస్యలను నియంత్రణలో ఉంచుకోవాలి
- ప్రముఖ నరాల వైద్య నిపుణులు డా.మోహన్ కృష్ణ

నవతెలంగాణ - కరీంనగర్ : గతంలో బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చిన వ్యక్తి బతకడమంటే చాలా ఆరుదు అని ప్రస్తుత రోజుల్లో వైద్యరంగంలో వచ్చిన మార్పులు, ఆదునాతన వైద్యసదుపాయాల వల్ల బ్రెయిన్‌స్ట్రోక్‌వచ్చిన వారిని ఆరోగ్యవంతులుగా కోలుకుంటున్నారని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ప్రముఖ నరాల వైద్యనిపుణులు డా.మోహన్‌కృష్ణ తెలిపారు. మంగళవారం నగరంలోని యశోద హాస్పిటల్స్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిజిల్లా సుల్తానాబాద్‌కు చెందిన రైతు సంపత్‌కుమార్ (46) ట్రాక్టర్ నడుపుతుండగా కుడి కాలు పనిచేయ లేదని, తరువాత రోజు ఎడమ కాలు కూడా పని చేయక కూర్చోడానికి కూడా ఇద్దరు వ్యక్తులు అవసరం అయిందన్నారు. ఈ ఏడాది మేలో రక్తం గడ్డకట్టి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో రెండు కాళు పనిచేయలేదనిత తెలిపారు. స్థానికంగా సరైన చికిత్స అందకపోవడంతో యశోదకు వచ్చారని తెలిపారు. గతంలో ఈ పేషెంటుకి 2018లో పేరాలసిస్ ఎటాక్ అయ్యిందని, మందుల ద్వారా కోలుకున్నారని తెలిపారు. పేషెంటుకి ముందు బీపీ, షుగర్ కాని హానికరణమైన అలవాట్లు ఏమీ లేకన్నా రక్తం గడ్డకట్టి బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చి హస్పిటల్‌కు వచ్చారని తెలిపారు. పేషెంటుకి మెదడులో రక్తం గడ్డకట్టడం వలన కాళ్లకు పెరాలసిస్ వచ్చినట్లు గుర్తించినట్లు తెలిపారు. తదుపరి పరీక్షలలో హిమోగ్లోబిన్ 21జీ-డీఎల్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ప్రముఖ హెమటాలిజిస్ట్ డా.మాదవ్ దంతాలను సంప్రదించగా బోన్ మ్యారో లోఆస్పిరేషన్ బయాప్సి చేయ్యడం జరిగిందన్నారు. తదుపరి పరీక్షలలో పేషెంటుకు పాలీసైతీమియా వేరా, జాక్ 2 మ్యుటేషన్ అనే అరుదైన జన్యుపరమైన రక్తంలో సమస్య వలన రక్తం చిక్కబడి పేషెంటుకి రెండు సార్లు మొదడులో రక్తం గడ్డకట్టినట్టు నిర్ధారించామన్నారు. తాము అందించిన వైద్య సేవలతో పేషెంటు తదుపరి కొన్ని వారాలకి పూర్తిగా కోలుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యసమస్యలను నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. ఆరగ్యోకరమైన జీవనశైలి పాటించడం చాలా అవసరమని వైద్యులు చెప్పారు. మెరుగైనవైద్యం అందించిన యశోద వైద్యలకు కృతజ్ఞతలు తెలిపారు.


మాట్లాడుతున్న డా.మోహన్‌కృష్ణ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జగిత్యాల
బుధవారం | 1 నవంబర్ 2023 | www.navatelangana.com

ధర్మపురిలో గెలుపెవరిదో?

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ
- చేరికలపై ప్రధాన పార్టీల దృష్టి
- గ్రామాల్లో పోటాపోటీ ప్రచారం

నవతెలంగాణ -ఎండపల్లి

ధర్మపురి నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. నియోజకవర్గంలో పలు పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నా.. ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉంటుంది. ధర్మపురిలో కొప్పుల ఈశ్వర్ 2004 నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గత ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో గెలిచారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు, కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ గట్టి పోటీ ఇచ్చారు. కానీ ఈసారి కచ్చితంగా భారీ మెజార్టీతో విజయం సాధించాలని కొప్పుల ఈశ్వర్ పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ గతంలో 300 కోట్ల తేడాతో ఓడి



పోయిన ఈసారి కచ్చితంగా భారీ మెజారిటీతో విజయం సాధించాలనే వ్యూహాలు రచిస్తోంది.

చేరికలపై ప్రధాన దృష్టి..

ఎండపల్లి మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర నాయకులు బిసి మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీపీ రజియా బషీర్, ప్రస్తుత ఎంపీటీసీ భాషీర్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గంలోని కొందరు ముఖ్య నేతలు కాగ్రెస్‌లో చేరుతుండడంతో ఆపార్టీ శ్రేణులు జోష్‌లో ఉన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు.

మరోసారి గెలుపు ధీమాలో బీఆర్ఎస్..

నంది మేడారం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తూ కొప్పుల ఈశ్వర్ విజయం సాధిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమి అంచులోకి వెళ్లి అతి తక్కువ ఓట్లతో గెలుపొందారు. ఏడో సారి బరిలో ఉన్నా కొప్పుల ఈ సారి హ్యాట్రిక్ కొట్టాలని ఆశిస్తున్నారు. మంత్రిగా ఉంటూ ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గెలిపిస్తేందనే ధీమాలో కొప్పుల ఈశ్వర్ ఉన్నారు. కొప్పులకు కొన్ని చోట్ల ప్రజల నుంచి నిరసన వ్యక్తమౌతుండగా, రైతులకు గతం కంటే మంచి పథకాలు అమలు, సాగునీరు అంది స్తున్నారనే అంశం కలిసోచ్చే అవకాశం ఉంది.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మల్యాలలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ- మల్యాల

మల్యాల మండలంలో 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మల్యాల మండల కేంద్రంలో చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపెల్లి సత్యం ఆధ్వర్యంలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మల్యాల మండల కేంద్రంలో సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో ఎంపీటీసీ-1 అంగతపు రవళి, వంశీ, వివిధ గ్రామాల యువకులు, మహిళలు సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూ సమస్యల పరిష్కారం

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు


గ్రామస్తులతో కృష్ణారావు

నవతెలంగాణ-మల్లాపూర్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూ సమస్యలను పరిష్కరించి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం వివి రావు పేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని 65 సర్వే నెంబర్‌లోని భూమిని అధికారంలోకి వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం బాటిల్ పట్టివేత

నవతెలంగాణ-కోరుట్ల



పట్టణంలోని మెట్‌పల్లి రోడ్‌లో పోలీసులు తనిఖీలు చేయగా మద్యం బాటిల్ పట్టుబడ్డాయి. ఎలక్షన్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసిన రెండు లీటర్ల మద్యం పట్టుబన్నాయి.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

- జగిత్యాల ఎన్నికల అధికారి
- రాజకీయ పార్టీలో సమావేశం

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగేలా పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ యాస్మిన్ భాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మాడల్ కోడ్ అమల్లోకి వచ్చిందని, వచ్చే నెల 3వ తేదీన నోటిఫికేషన్ ప్రకటించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమౌతోందన్నారు. నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందని, 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు అభ్యర్థుల నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. 30న పోలింగ్ జరుగుతుందని చెప్పారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 4న ప్రకటించిన రెండవ ఎస్ఎస్ఆర్ జాబితా ప్రకారం జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలలో 6,87,952 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో ఓటరు నమోదు చేసుకోవడానికి అక్టోబర్ 31తో గడువు ముగిసిందన్నారు. అక్రమ మద్య, నగదు రవాణాపై



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యాస్మిన్‌భాషా

ప్రత్యేకగా నిఘా పెట్టామని, ఇప్పటి వరకు 95 కేసులు నమోదు చేసి కోటి 9 లక్షల 55 వేల 920 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలను, ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాల్సి ఉంటుందన్నారు. ప్రతీ ఖర్చును రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రచార కార్యక్రమాలలో భాగంగా ముద్రించే కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, సోషల్ మీడియా, స్క్రోలింగ్, తక్కువ నిడివి గల అడ్వర్టైజ్‌మెంట్లు, తదితర వాటికి ముందస్తుగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్లు పి. తిరుపతి, సుధీర్, నోడల్ ఆఫీసర్లు రఘువరన్, భీమ్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం చేయాలి

కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగ్‌రావు

నవతెలంగాణ -మెట్‌పల్లి

కాంగ్రెస్ ఆరు గ్యారంటీపై ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం కల్పించాలని కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన చక్కర ఫ్యాక్టరిని తెరిపిస్తామని మాట ఇచ్చిమోసం చేశారన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు


మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగ్ రావు

అల్లూరి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పాలేపు నీల, తొగిటి అంజయ్య, కిసాన్‌సెల్ మండ లాధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ టి. అంజిరెడ్డి ,మాజీ సర్పంచ్‌లు శంకర్ ,రమేష్ ,సింగిల్విండో వైస్ -చైర్మన్ సంజీవ్‌రెడ్డి, పార్లమెంట్ కో-ఆర్డినేటర్ గోరుమంతల ప్రవీణ్‌కుమార్, వెల్లుల ఉపసర్పంచ్ లింగారెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ జగిత్యాల టౌన్

జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దావా సురేష్, పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, సర్పంచ్ గంగనర్సు రాజన్న,


కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పులి శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-మేడిపల్లి

ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనర సింహారావు అన్నారు. భీమారం మండలంలోని


మాట్లాడుతున్న చల్మెడ నరసింహారావు

దేశాయిపేట, ఈదుల లింగంపేట గ్రామాల్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లల్లో ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజలకు వివరించారు. భీమారం మండలాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం..

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని నంచర్ల, బతికేపల్లి, నామాపూర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను


ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోలి సురేందర్‌రెడ్డి, ఇరుగురాల ఆనందం, ఇనుగంట్ల కరుణాకర్ రెడ్డి, రాజు ఆంజనేయులు, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, రాజేశ్వర్‌రావు, చిర్ర రమణాకర్, మడిగెల తిరుపతి, పెద్ది సంతోష్, కుంటాల శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, వెల్మ సత్యనారాయణరెడ్డి, దావుల దేవయ్య, కొమురెల్లి, సాగర్ పాల్గొన్నారు.

వడ్డెర కుల సంఘం ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల నియోజకవర్గ స్థాయి వడ్డెర కుల సంఘం ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రమణ

పర్సన్ దావా వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశంగౌడ్ పాల్గొని కుల సంఘాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. అనంతరం టీఆర్‌నగర్, విద్యానగర్ నుంచి పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు మొగిలి, కౌన్సిలర్లు రేణుక, కుసారి అనిల్, సర్పంచ్ రాజమణి, నరసయ్య, వెంకటేష్, పాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

జిల్లా ఉప వైద్యాధికారి ఎన్.శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

పట్టణ ప్రాథమిక కేంద్రం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లల్లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి ఎన్. శ్రీనివాస్,


పరీక్షిస్తున్న వైద్యులు

ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి అన్నారు. రక్తహీనత, అధిక బరువు, మహిళల నెలసరి సమస్యలు మహిళ డాక్టర్ ద్వారా పరీక్షించనున్నట్టు తెలిపారు. రొమ్ములో గడ్డలు ఉన్నట్లయితే హైదరాబాద్ క్యాన్సర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తామన్నారు. అంతే కాకుండా థైరాయిడ్, సీబీపీ పరీక్షలు చేస్తామన్నారు. జిల్లా మొత్తంలో ఏడు కేంద్రాలు కొనసాగుతున్నాయని, వీటిలో 3 జగిత్యాల పట్టణంలో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్యరాణి, పిహెచ్ ఎం.వేణు గోపాల్, స్టాఫ్ నర్సు సౌజన్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
పెద్దపల్లి
బుధవారం | 01.11.2023 | www.navatelangana.com

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

▸ ఏఐటీయూసీ నాయకులు శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ ఖరీం



జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, 44 కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికవర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, రామగుండం నగర అధ్యక్షుడు అబ్దుల్ కరీంలు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖనిలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గ పోరాటాలకు ప్రతినిత్యం వహిస్తూ ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం అక్టోబర్ 31 1920లో ఏఐటీయూసీ స్థాపించడం జరిగిందన్నారు. స్వాతంత్రానికి ముందు, తర్వాత కార్మిక హక్కుల కొరకు 102 సంవత్సరాలుగా ఏఐటీయూసీ యూనియన్ దేశంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం సమ్మెలు పోరాటాలు చేసి నాయకులు జైలు జీవితాలు గడిపి అనేక హక్కులు చట్టాలు సాధించుకోవడం జరిగిందని అన్నారు. కానీ నేడు దేశంలో నీ కార్మిక వర్గం తీవ్రమైన ఆటుపోట్లను ఎదుర్కొంటుందని, రక్షణ లేని పనికి తగిన ప్రతిఫలం లేని సరైన వేతనాలు లేని ఉద్యోగాలలో తీవ్రమైన పని ఒత్తిడితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్ నర్సింగ్ సూపరింటెండెంట్‌లు విజయ, వసంత, సౌందర్య, హెడ్ నర్సు విజయలక్ష్మీ, ఎన్టీపీసీ నాయకులు రెడపాక లక్ష్మణ్, జి.రాజు, ఎన్.నారాయణ, మహదేవుని శంకర్, లక్ష్మి, లత తదితరులున్నారు.

బీఎస్పీతోనే నిరుద్యోగులకు న్యాయం

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఉష

బహుజన సమాజ్‌పార్టీ మాత్రమే యువకులకు, నిరుద్యోగులకు న్యాయం చేయగలుగుతుందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషఅన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో చీకురాయి గ్రామంలో మర్రిపల్లి సతీష్ శైలజ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మంగళవారం దాదాపు 200 మంది పార్టీలో చేరారు. వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ పెద్దపల్లిలోని యువత బీఎస్పీ వైపు చూస్తుందని, బీఎస్పీలో యువకులు పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేష్ పటేల్, పట్టణ అధ్యక్షుడు రామిళ్ళ శారద, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, క్యాదాసి రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

నవతెలంగాణ-మంథని



ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, చరిత్ర విభాగం ఆధ్వ ర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవంను విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో చిన్నాభిన్నంగా ఉన్న అనేక సంస్థానాలను విలీనం చేయడంలో విశిష్ట కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా మనం జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకోవడం గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీకో ఆర్డినేటర్ కృష్ణ, గ్రంథ పాలకులు డాక్టర్ భరత్, అధ్యాపకులు అమర్నాథ్ ముకుందము, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం శాయశక్తుల కృషి చేస్తా

రామగుండం బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి

నవతెలంగాణ-గోదావరిఖని:


ప్రచారం నిర్వహిస్తున్న కందుల సంధ్యారాణి

సింగరేణిలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం శాయశక్తుల కృషి చేస్తానని బీజేపీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కందుల సంధ్యారాణి తెలిపారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2ఎ గనిపై మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. ఎంతో కష్టపడి తమ జీవితాన్ని ధారపోసి బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ దేశానికి వెలుగులను నింపుతున్న సింగరేణి కార్మికులు పదవి విరమణ అనంతరం వివిధ అనారోగ్యాల బారీన పడుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ నుంచి మహిళగా పోటీ చేయడానికి అధిష్టానం అవకాశం కల్పించిందని సింగరేణి కార్మికులు తమ ఆడబిడ్డగా ఆదరించి ఎన్నికల్లో ఒక అవకాశం కల్పించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు వై.సారంగపాణి, ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ ఏ.హరిన్, కార్యదర్శి ఎస్.సతీష్, జాయింట్ సెక్రెటరీ బోడకుంట రాజేశం,తదితరులున్నారు.

ఎన్నికల సమయంలో నమోదయ్యే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ- పెద్దపల్లి
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించేందుకు సమీకృత ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం ద్వారా క్షేత్ర స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నమోదయ్యే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పని తీరును పాత్రికేయులకు వివరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను నిష్పక్షపాతంగా అమలు చేస్తూ, ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శ కంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ని నోడల్ అధికారిగా నియమించామని, నోడల్ అధికారి జిల్లాలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై క్షేత్రస్థాయి సిబ్బందిని ఎప్పటిక ప్పుడు అలర్ట్ చేస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికలలో జరిగే వివిధ రకాల ఉల్లంఘనలపై 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి-విజిల్ యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ వర్గాలకుచెందిన ప్రజలు నేరుగా ఫిర్యాదులు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి,అధికారులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత, పెంపొందించుటకు
ప్రతి ఒక్కరూ పాటుపడాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ- పెద్దపల్లి :



దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్‌తో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సిబ్బంది, పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు

నవతెలంగాణ మంథని :


సంబరాలు జరుపుకున్న టీడీపీ నాయకులు

చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ మంజూరు కావడం పట్ల మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెండే రాజయ్య, అందే భాస్కరచారి, బదుగు మహేష్, నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

టీఎల్‌పీ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని:


ప్రచారం చేస్తున్న టీఎల్‌పీ అభ్యర్థి

తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గొర్రె రమేష్ రెండవ విడత ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు విఠల్ నగర్ చౌరస్తా, వీర్లపల్లి, ఎస్సీ కాలనీ, 7ఎల్‌బీ కాలనీ ఏరియాల్లో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరుతూ ముందుకు సాగారు. ఈ ప్రచారంలో అల్లెపు తిరుపతి, కన్నం భాను చందర్, చెరుకు పైడి, అఖిల్ వర్మ, ఎరుకల పద్మ తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మంథని
మైదుపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని ఒడ్డెర కాలనీ, 8వ వార్డులో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రతులను విడుదల చేసి గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, పుట్ట మధు మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు, వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో చేసిన అభివృద్ధిని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యాక్షుడు వేల్పుల గట్టయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పెట్టేం రామస్వామి, మక్కల శ్రీనివాస్, మల్లేష్, జెట్టి గణేష్, కుంట తిరుపతిలు పాల్గొన్నారు.

ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మంథని


పటేల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉద్యోగులు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మంగళవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఉద్యోగులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఏవో రవీందర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి సమాజానికి అనేక సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు షోటుకాన్ క్రీడాకారులు

నవతెలంగాణ-మంథని



బహుమతులు సాధించిన కరాటే విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్టీపీ సీ టీవీగార్డెన్‌లో ఉమ్మడి కరీంన గర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరే షన్ కరాటే సెలక్షన్స్‌లో మంథని ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు చోటు ఖాన్ క్రీడాకా రులు ఎంపికయ్యారు. ఈ సెలక్షన్స్‌కి ముఖ్య అథితులుగా పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ కోమురోజు శ్రీనివాస్‌లు హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు కరాటే నేర్చుకోవటం వల్ల ధైర్యంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు సాధించవచ్చని వారు తెలిపారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రచారం

నవతెలంగాణ-మంథని:
మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు వీధుల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
పెద్దపల్లి
బుధవారం | 01.11.2023 | www.navatelangana.com

ఐఎన్టీయూసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా రేషవేని కేశవులు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
ఐఎన్టీయూసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆర్జీ-2 మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా 8వకాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేశవేని కేశవులుని నియమించినట్లు కాంగ్రెస్ వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ సందర్భంగా రేషవేణి కేశవులు మాట్లాడుతూ పార్టీని పునర్నిర్మాణం చేయడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్జీ-2 ఏరియాలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.


నియామక పత్రం అందుకుంటున్న రేషవేణి కేశవులు

విజయరమణారావు గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్
పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దామోదర్ రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పొన్నం చంద్రయ్య గౌడ్ అన్నారు. సుల్తాన్‌బాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామంలో బూత్ సాయి సమావేశంలో వారు మాట్లాడు తూ విజయరమణారావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.


నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అధికారంలోకి వస్తే సమస్యలు తీరుస్తా

ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పల్లెకు విజ్ఞన్న అనే నినాదంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై సుమారుగా 70 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయరమణారావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల పార్టీ కార్యాలయం ప్రారంభించి మాట్లాడుతూ నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారంలో ప్రజలన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎలాంటి సమస్యలు ఇబ్బందులు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో బొజ్జ శ్రీనివాస్, సంతోష్ రావు, ఫుల్లూరి వేణుగోపాలరావు, పోషాలు, బండి స్వామి, సమ్మయ్య వెంకటేశం, అంజయ్య, శ్రీనివాస్, సంపత్,స్వామిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయరమణారావు

దోపిడి లేని కార్మిక రాజ్య స్థాపనే ఏఐటీయూసీ ధ్యేయం

ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
దోపిడి లేని కార్మిక రాజ్య స్థాపనే ఏఐటీయూసీ ధ్యేయ మని ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భవించి 104 సంవత్సరాల సందర్భంగా మంగళ వారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ జెండాను జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ ఎగరవేసి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కడారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్‌లు మాట్లాడుతూ 104 సంవత్సరాల చరిత్ర ఏఐటీయూసీది అని, భారతదేశంలో మొట్టమొదటి యూనియన్ ఏఐటీయూసీ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు ఐక్య పోరాటాలు అవసరం అని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి తిరుపతి,కందుల శ్రీనివాస్, బూత్కూరి పోచమల్లు, కొమ్ము తిరుపతి, బెల్లపు శ్రీనివాస్, దాడి ఓదెలు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న కడారి సునీల్

రౌడీలకు రామగుండంలో అవకాశం లేదు

- మళ్లీ అవకాశం ఇవ్వండి..అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతా : కోరుకంటి చందర్

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
రామగుండంలో రౌడీలకు అవకాశం లేదని కార్మికుల హక్కులకై అసెంబ్లీలో పోరాడానని మళ్ళీ అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం ఆర్జీ-2 వీకేపీ మైన్‌లో కోరుకంటి చందర్ ప్రజా అంకితయాత్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియాలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు. ఐటీ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే, బీజేపీ కేంద్ర ప్రభుత్వం దానికి ఆమోద ముద్ర వేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసేందుకు ఆజ్యం పోస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ ఎన్నికలతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కానికి కృషి చేస్తానన్నారు. గతంలో గోదావరిఖనిలోని వైద్యశాలల్లో కనీసం వెంటిలేటర్ సౌకర్యం కూడా ఉండేది కాదని, కార్మికులకు ఏ జబ్బు వచ్చినా ప్రైవేట్ హాస్పిటల్స్‌కి రెఫర్ చేయాల్సిన పరిస్థితి ఉండేదని దాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులకు, ప్రజలకు కోసం కేసీఆర్‌ని ఒప్పించి గోదావరిఖనికి మెడికల్ కళాశాలను తీసుకు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీబీ జీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి,ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ అయిలి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, ఆవుల రాములు, బాబురావు, సిరిసెట్టి రాములు, రాజమౌళి, రాజారాం, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గోదావరిఖని:
దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి, రాష్ట్రంలో నైజాం పాలనకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ యూనియన్ కార్మిక వర్గ సంక్షేమం కోసం ఎర్ర జెండా స్ఫూర్తితో పోరాటాలు చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామిలు అన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్ ఆవరణలో జరిగిన ఆల్ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మడ్డి ఎల్లాగౌడ్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ పాలనలో ఏఐటీయూసీ యూనియన్ 1920 అక్టోబర్ 31న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల చేతుల మీదుగా ఆవిర్భవించిందన్నారు.కార్మికులను సంఘటితం చేస్తూ, వారికి జరుగుతున్న అన్యాయాలు ఎత్తిచూపుతూ, పోరాట పటిమను చూపిన ఘన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు గౌతం గోవర్ధన్, మోహన్, కె.కనకరాజు, తాల్లపెల్లి మల్లయ్య, బోయిన స్వామి, ఆకునూరి శంకరయ్య, ఆసాల రమ, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్‌లు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

పార్టీ గెలుపు కోసమై ప్రతి యువకుడు ముందుకు రావాలి

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
రామగుండంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి యువకుడు ముందుకు రావాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిహరణ్ అన్నారు. మంగళవారంయూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం 15వ డివిజన్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నజీమొద్దీన్ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలని యూత్ డివిజన్ కమిటీలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 8వకాలనీ అధ్యక్షుడు గుండేటి రాజేష్, నాయకులు పోగుల వీరారెడ్డి,సారయ్య నాయక్,యాదగిరి తిరుపతిలు పాల్గొన్నారు. అనంతరం నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిహరణ్‌ని సన్మానించారు.


హరిహరణ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట, గొల్లపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన కొండా అరుణ్, కొండా లక్ష్మయ్య, కొండా శ్రీనివాస్, వేల్పుల చంద్రయ్య,కత్తెర్ల మల్లయ్య,వేల్పుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సేవా అవార్డు గ్రహీత ఎలగందుల అశోక్

నవతెలంగాణ ధర్మారం
మండల కేంద్రానికి చెందిన వ్యాపారి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల అశోక్ 2022- 2023 సంవత్స రానికి గాను లైన్స్‌క్లబ్ ద్వారా పేదలకు అందించిన సేవలకు గాను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ శాలువాతో సన్మానించి ఉత్తమ సేవా అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్ల పెల్లి సురేందర్ గౌడ్, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌతం, నేషనల్ కోఆర్డినేటర్ విజయ లలిత, తదితరులు పాల్గొన్నారు.


అవార్డును అందజేస్తున్న జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ

యువత చూపు బీఎస్పీ వైపు

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్ ఆధ్వర్యంలో నారాయణ రావపల్లి, రేగడి మదికుంట గ్రామాల నుంచి యువకులు బీఎస్పీ పార్టీలో చేరగా వారి కి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ పెద్ద ఎత్తున పార్టీలో చేరడం చాలా మంచి పరిణామమని అన్నారు. పెద్దపల్లిలోని యువత బీఎస్పీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు రామిళ్ళ శారద, బొంకూరి సన్నీ-భాగ్యలక్ష్మి ఎనిమిదో వార్డు కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్ శైలజలు పాల్గొన్నారు.


బీఎస్పీలో చేరిన నాయకులు

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

నవతెలంగాణ, కోల్‌సిటీ :
మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ శ్రీ వెంకటేష్ దుర్వ తీర్పుచెప్పారు. రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీలో నేతకాని రామకృష్ణ మద్యం సేవించి పట్టుబడగా ఆయనను మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. ఈ మేరకు రామకృష్ణకు మూడు రోజుల జైలు శిక్ష ఖరారు చేసినట్లు ట్రాఫిక్ సీఐ వెల్లడించారు.


రామకృష్ణ

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మం డలంలోని అడ వీ శ్రీరాం పూర్ గ్రామంలో కాం గ్రెస్ మం డల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వ ర్యంలో నాయకులు గడప గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును అధిక మేజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రభాకర్‌రెడ్డిపై దాడి దారుణం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-ముత్తారం:
దుబ్బాక నియోజ కవర్గంలోని దౌల్తాబా ద్ మండలం సూరం పల్లి గ్రామంలో ప్రచారం ముగించు కొని బయలుదేరే సమయంలో ఎమ్మె ల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం దారుణమని బీఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే బీఆర్ఎస్ అభ్యర్థు లపై దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.సమావేశంలో నాయకులు వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, నరెడ్ల రమేష్, చల్ల సమ్మయ్య, పూదరి మహేందర్, షేరుస్వామి, నరెడ్ల రాములు, రవీందర్, పాపారావు, రహీం తదితరులు న్నారు.

c m y k

ఘాటెక్కిన ఉల్లి..

- రోజురోజుకు పెరుగుతున్న ధరలు
- సామాన్యులపై ఆర్థిక భారం

నవతెలంగాణ- జగ్యితాల

నిత్యవసరాల్లో ఒకటైన ఉల్లి ధరలు ఘాటెక్కాయి. నిత్యావసర వస్తువుల ధరలన్నీ మండిపోవడంతో సామాన్య ప్రజల జనజీవనం కొనసాగించడం కష్టంగా మారింది. జగిత్యాల జిల్లాలో ఉల్లిపాయల ధరలు ఆకాశాన్నంటాయి. సాధారణంగా 20 రూపాయలు అమ్మే ఉల్లి 75 నుంచి 80 రూపాయలకు మార్కెట్లో అమ్ముతున్నారు. ప్రతినిత్యం ప్రతి కూరలో ఉల్లి వాడాల్సిందే. ఉల్లి వాడకం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడటంతో పాటు రుచిలో కూడా ఉల్లి తన ప్రత్యేకతను చాటుకుంటుంది.

కూలీనాలీ చేసుకుని చిన్నాచితక వ్యాపారాలతో జీవనాన్ని వెళ్ళదీసే ఎంతోమంది నిరుపేదలు నిత్యవసరాలను కొనలేక మరోపక్క వాటి వాడకాన్ని తప్పని పరిస్థితుల్లో వాడుకుంటూ పడరాని పాట్లు పడుతున్నారు. గత రెండేళ్ల క్రితం ఉల్లిపాయలు ఇదే విధంగా 100 రూపాయలు పలికింది. దేశ ప్రజలంతా



గగ్గోలు పెట్టారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రేషన్ షాపుల్లో 20 రూపాయలకు ఉల్లిపాయలను అందజేశారు. రైతులు పండించిన సమయంలో రైతుకు ఐదు రూపాయల నుండి పది రూపాయల వరకు చేరుతుంది.

బడా వ్యాపారులు ఉల్లిగడ్డల లాంటి వాటిని సైతం పెద్ద ఎత్తున కొనుగోలు చేసి స్టోరేజ్ పాయింట్లలో స్టాక్ చేసుకొని మార్కెట్లో కృత్రిమ కొరతను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సామాన్యులకు ఉల్లిగడ్డలు రేషన్ షాపుల ద్వారా అందించి నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పప్పు ధాన్యాల ధరలు సైతం మండుతున్నాయి. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటడంతో పేదలు కష్టాలు చూడక తప్పడం లేదు. నిత్యవసరాలు కొనుగోలు చేయక తప్పడం లేదు. మరోపక్క కొనుగోలు చేయడానికి డబ్బులు లేక ఎంతోమంది పేదలు సైతం అప్పలపాలవుతున్నారు.

ఉల్లి లేకుండా రెస్టారెంట్ నడపడం కష్టంగా ఉంది..



ఏ వంట చేయాలన్నా ఉల్లిగడ్డ తప్పనిసరిగా మారింది. బిర్యానీలో కూడా వినియోగదారులు ఉల్లి ఆడుగు తున్నారు. దళారులకు కావాలనే మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని తక్కువ ధరలకు ఉల్లి అందించేలా చర్యలు తీసుకోవాలి.

-శ్రీనివాస్‌రెడ్డి,
బాలు మేస్, రెస్టారెంట్ యజమాని



పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చల్మెడ పరామర్శ

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలం గోవిందారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు శ్రీనివాసరావు తండ్రి కిషన్‌రావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసిహారావు మృతుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, అంకం సాగర్, కాచారం గ్రామ సర్పంచ్ చిట్యాల సురేష్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామ స్థాయి బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల గ్రామ స్థాయి బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతా సురేష్, ఎన్నికల ఇన్‌చార్జి మాజీ మంత్రి రాజేశంగౌడ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందము, సురేందర రావు, జెడ్పీటీసీ మహేష్, ఎంపీపీలు రాజేంద్రప్రసాద్ ములసపులక్ష్మి పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటీ ప్రచారం నిర్వభించారు. కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండల స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందన్నారు. ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, వెంకటస్వామి, నరేందర్‌రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నర్సింగరావు

లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



పరీక్షిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని మొగిలిపేట గ్రామంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అధ్యక్షతన, లైఫ్ కేర్ మెడికల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ మాట్లాడుతూ .. మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 30 కంటి వైద్య శిబిరాలను నిర్వహించి 1500 మంది రోగులకు కంటి వైద్య శాస్త్ర చికిత్సలు చేయించినట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం, మూడు బాడీ ఫ్రీజర్లు, రోగులకు సౌకర్యార్థం ఆధునిక బెడ్, తదితర సౌకర్యాలను ప్రజలకు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోట రాజిరెడ్డి, రేకుర్తి కంటి వైద్యుడు ప్రభాకర్, హెచ్ వన్ త్రీ ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్, సభ్యులు తోకల రాజు, మిట్టపల్లి మహేష్, డాక్టర్ వెంకటస్వామి, మార్గం రాజేశ్వర్, ముత్యాల రమేష్ పాల్గొన్నారు.

చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగించాలి

- అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు
- లక్ష 50 వేల రూపాయల నగదు పట్టివేత

నవతెలంగాణ-మల్లాపూర్

అంతర్ జిల్లా చెక్‌పోస్టల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలని జగిత్యాల అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఓబులాపూర్ అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా ఖానాపూర్ మండలం బాదనకుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద లక్షా 50వేల రూపాయల నగదు లభ్యమైనట్లు తెలిపారు. అనంతరం ఆ డబ్బును జగిత్యాల గ్రీవెన్స్ సెల్‌కు తరలించినట్టు తెలిపారు. తనిఖీల్లో మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై నవీన్ కుమార్, ఎస్-ఎస్.టి. డిటి శ్రావణి ఉన్నారు.



పట్టుబడిన నగదు

దివ్యాంగులతో చల్మెడ సమావేశం

నవతెలంగాణ-మేడిపల్లి



మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మినరసింహారావు

మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావు హాజరై మాట్లా డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను వారికి వివరించారు. ఈ సమావేశంలో ఫాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ మిట్టపల్లి రమేష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ హైమద్ పాల్గొన్నారు.

కథలాపూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. మండల కేంద్రంలో దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని తిప్పాయపల్లిలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

నవతెలంగాణ-పెగడపల్లి



పోలింగ్ బూత్‌లు పరిశీలిస్తున్న సిఐ,ఎస్ఐ

పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్ మంగళవారం పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అఖిల భారత ట్రేడ్ కాంగ్రెస్ యూనియన్ 104 ఆవిర్భావ వేడుకలు మంగళవారం జరిగాయి. స్థానిక బీట్ బజార్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా సెక్రటరీ ముక్రం జెండా ఎగురవేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కిరణ్, డి.వి.రాజు, దేవయ్య, ధర్మయ్య, మోయిజ్, కొక్కుల శాంత, అంకమ్మ అనసూయలు ఉన్నారు.

ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-కోరుట్ల

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెష్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులకు దళితబంధు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందని ఆరోపించారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజారాంపల్లిలో నగదు పట్టివేత

నవతెలంగాణ -ఎండపల్లి



మండలంలోని రాజారాంపల్లి వద్ద తనిఖీల్లో భాగంగా పోలీసులు నగదును పట్టుకున్నారు. తనిఖీల ప్రత్యేక అధికారి చలపతిరాజ్ ఆధ్వర్యంలో రాజారాంపల్లిలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా రూ.3 లక్షల 32 వేల 500 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న నగదును ఆర్వో ఆఫీస్‌కు తరలిస్తామని అధికారులు తెలిపారు.

విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ పంపిణీ


నోట్ బుక్స్ అందజేస్తున్న లింబాద్రి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు 25 విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ ఉమ్మడి జిల్లా ఆర్ఎంపి, పీఎంపీల కార్యదర్శి డాక్టర్ పెంట లింబాద్రి మంగళవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు కొమరం మాధవి దేవి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్, నాయకులు కల్లెడ నరేందర్, మగ్గిడి రవీందర్ ఉన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య


మాట్లాడుతున్న దశరథ్ రెడ్డి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోదురు గ్రామంలో ఆయన మాట్లాడారు. పచ్చటి తెలంగాణలో సాఫీగా సాగుతున్న రాజకీయ వేదికలో ఏనాడు హత్యా రాజకీయాలు లేవని అన్నారు. ఇలా అర్థాంతంగా కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం ఏమైనా చర్యగా భావిస్తూ బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమ ప్రభాకర్, సర్పంచ్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఎండపల్లి మండల నాయి బ్రాహ్మణ నూతన కమిటీ

నవతెలంగాణ -ఎండపల్లి

ఎండపల్లి మండల స్థాయి నాయిబ్రాహ్మణ నూతన కమిటీని ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల స్వామి ఆధ్వర్యంలో మంగళవారం నియమించారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరి రవిని ఏకగ్రీవంగా నియమించారు. నియామకానికి సహకరించిన ప్రతి నాయిబ్రాహ్మణ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎన్‌వీబీడీసీపీ అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-మల్లాపూర్


మాట్లాడుతున్న అధికారి

ఆయా ప్రాథమిక కేంద్రాల్లో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మహిళలు చేసుకోవాలని ఎన్‌విబిడిసిపి జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి మహిళ ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్ కార్యక లక్షణాలు ఉంటే బయటపడతాయని అన్నారు. పలు రకాల క్యాన్సర్లు ఈ పరీక్షల ద్వారా బయటపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వాహిని, సిబ్బంది ఇందిరా, ఉమా, సుమ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

నవతెలంగాణ- పెగడపల్లి

పెగడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య ఎంపీవో మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: కలెక్టరేట్‌లోని ఐడీవోసీలో వివిధ శాఖ అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి పునరంకితమవుతామని, తోటి వారందరిలో సందేశాన్ని విస్తరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

ముత్తారం :ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జంగపెల్లి రాజేశం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం


ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ యాస్మిన్‌భాషా

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కే లాయక్ అలీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జిఎల్ఎన్ రావు, ఎన్ ఎల్ మూర్తి, చంద్రమౌళి, పూర్ణం, శ్రీనివాస్, బన్సీలాల్, రుక్మ, జెరూష, పి.సంపత్, రాజు, రాజానర్సు తదితరులున్నారు.

గోదావరిఖని: రామగుండంనగర పాలక సంస్థ కార్యాలయంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. నాగేశ్వర్ పూల మాల వేసి నివాళులర్పించారు . దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారావు, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ ఎగ్జామినర్


వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో



పూలమాల వేస్తున్న ప్రధానోపాధ్యాయులు

ఆఫ్ అక్కౌంట్స్ రాజేశ్వర్‌రావు, సూపరిండెంట్ మనోహర్, సానీటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి కాంగ్రెస్ నాయకుల నివాళి


కోరుట్ల : నివాళలర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -పెగడపల్లి

పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరగల శ్రీనివాస్, ఉపా ధ్యక్షుడు సంధి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయ భాస్కర్, గోగురి సతీష్‌రెడ్డి, మద్దెల సుధీర్, ఆకుల విష్ణు, చెట్ల కిషన్, రాజు నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల :పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు,


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పార్టీ మండల అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం, నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, శ్రీరాముల అమరేందర్ పాల్గొన్నారు.

బుగ్గారం :మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్, పెద్దనవేణి శంకర్, మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, అసెంబ్లీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు కొడిమ్యాల అంజిత్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాడేపు లింగన్న పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం::దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ దేశానికి అనేక సేవలు అందించారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత-రఫీ ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసినివాళులర్పించారు. కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాపల్లి రామన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో ఎస్ఎల్‌సీ లీడ్ కార్యక్రమం


కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డైరెక్టర్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి విద్యాసంస్థలో ఎస్-ఎల్‌సీ లీడ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోషకులు, పిల్లల యొక్క సజనాత్మకతను బయటికి తీయాలంటే ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారానే మనం విద్యార్థుల యొక్క సజనాత్మకతను బయటికి తీయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

యూనిటీ ఫర్ ఫ్రీడం రన్



నవతెలంగాణ-గోదావరిఖని:

నేషనల్ యూనిటీ డేను పురస్కరించుకొని ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్‌ల ఆధ్వర్యంలో రన్‌ను నిర్వహించారు. హెచ్‌పిఓ ఆర్ అండ్‌టి కేదార్ రంజన్ పాండు ముఖ్య అతిథిగా హాజరై ఐక్యతపై ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ జిఎంలు, హెచ్‌వోడిలు, డిఎంఎస్ సీనియర్ మెంబర్స్, అసోసియేషన్ల నాయకులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు పాల్గొన్నాయి.

నేడు అందుబాటులో మొబైల్ ఏటీఎం

నవతెలంగాణ-ముత్తారం:



ముత్తారం కేడీసీసీ బ్యాంక్‌లో మంగళవారం మొబైల్ ఏటీఎం అందు బాటులో ఉంటుందని సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈఏటిఎం అందుబాటులో ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పుట్ట మధూకర్‌తోనే మరింత అభివృద్ధి

ముత్తారం వైస్ ఎంపీపీ రవీందర్ రావు

నవతెలంగాణ-ముత్తారం:
మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందా లంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌తోనే సాధ్యమని ముత్తారం వైస్ ఎంపీపీ రవీందర్ రావు అన్నారు. ము త్తారం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఉపసర్పంచ్ దేవునూరి సతీష్, రైతు బంధు గ్రామశాఖ అధ్యక్షుడు సల్ల సమ్మయ్య, కమాన్ పూర్ మార్కెట్ డైరెక్టర్ లు బేధ సంపత్‌లు పాలొన్నారు.

మంథని అభివృద్ధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు విఫలం

బీజేపీ నాయకుడు చందుపట్ల సునీల్ రెడ్డి

నవతెలంగాణ-ముత్తారం:
మంథని అభివృద్ధిలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు విఫలం అయ్యాయని, ఈ ప్రాంత అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మంథని బీజేపీ అభ్యర్థి చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మైదంబండ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పెయ్యాల కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి సునీల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలకు చట్టసభల్లో33 శాతం రిజర్వేషన్ ఇచ్చి అరుదైన గౌరవం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చారని అన్నారు. మంథనిలో బీజేపీ గెలుపులో మహిళలు, యువత ముఖ్య పాత్ర పోషించను న్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, కేక్కర్ల మహేష్, అలువోజు మహేందర్‌తోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
భారత దేశ మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరా గాంధీ వర్ధంతి 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహేందర్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత దేశ అభివద్ధికి ఎనలేని సేవలు చేసారని కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు చింతల రాజిరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్, గుర్రం నవీన్ తదితరులున్నారు.

ఇందిరా గాంధీకి ఘన నివాళులు

నవ తెలంగాణ-మంథని
భారత దేశ తొలి మహిళ ప్రధాని భారతదేశానికి అనేక సేవలను అందించిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీని అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. మంగళవారం మంథని మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్. టౌన్ అధ్యక్షుడు పోలు శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్‌ల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంథనిలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

తెలంగాణలో రక్త చరిత్రను సృష్టించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో రక్త చరిత్రను సృష్టించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ఒక వైపు... పచ్చదనంతో ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేసేది కేసీఆర్ మరోవైపు అని... అభ్యర్థులను హత్య చేసి ఎన్నికల్లో విజయం సాధించాలనే కిరాతక విధానాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపుతోందని ఆయన ఆరోపించారు. మంగళవారం సాయంత్రం గోదావరిఖనిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల పాటు ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ఏనాడు హింసకు తావివ్వలేదని, గడిచిన 10 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో మతకల హాలు, రాజకీయ హత్యలు లేకుండా పరిపాలన కొనసాగించారని చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తానిపర్తి గోపాలరావు, మాదాసు రామ్మూర్తి, తోడేటి శంకర్‌గౌడ్, నడిపల్లి మురళీధర్ రావు, నూతి తిరుపతి, చిలకలపల్లి శ్రీనివాస్, మండ రమేష్, చిప్ప రాజేష్, వంగ శ్రీనివాస్ గౌడ్, జక్కుల తిరుపతి, మేడి సదయ్య, అనుముల కళావతి, అడ్లూరి రాములు తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటికి తెలంగాణ మాదిగ

హక్కుల దండోరా సంపూర్ణ మద్దతు

జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల సమ్మయ్య మాదిగ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరుపున జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల సమ్మయ్య మాదిగ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని విద్యానగర్‌లో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కుడుదుల వెంకటేష్, కుమ్మరి లక్ష్మీనారాయణ, అరికెల్ల లింగయ్య, ఆరెపల్లి కొండయ్య, కలువల లక్ష్మయ్య, కన్నం ఓదెలు, నాయిని సాగర్, కనుకమ్మ, కల్వాల సుగుణ, కుమ్మరి మాలతి, దుర్గం లక్ష్మి, రావుల విజయ, బొంకూరు మధునయ్య తదితరులున్నారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

రామగుండం ప్రజల బతుకులు మారాలంటే కాంగ్రెస్ జెండా ఎగరాలి

- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు పలువురు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ప్రజల బతుకులు మారాలంటే కాంగ్రెస్ జెండా ఎగరాలని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం కుక్కలగూడూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుక్కలగూడూర్, పుట్నూర్ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ, పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రజలు దాదాపు 500 మంది పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మక్కాన్‌సింగ్.రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ.. నేను ఈ ప్రాంత బిడ్డను మా కుటుంబ సభ్యులు అని నిరంతరం పోరాటం చేస్తున్నానని అన్నారు. బండాల వాగు పూర్తి చేసి రైతులకు నీరు ఇవ్వాలని పోరాటం చేస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంత రైతులకు సాగు, త్రాగు నీరు ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

తిరిగి కాంగ్రెస్‌లో చేరిన మహ్మద్ వాజీద్ ఖాన్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాణిక్‌రావు ఠాక్రే

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఎండి.వాజీద్ ఖాన్ మంగళవారం తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. గత పదిహేను రోజుల క్రితం వ్యక్తిగత కారణాలతో యువజన కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ అధ్యక్ష పదవీకి రాజీనామా చేసిన ఆయన స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. తన రాజకీయ గురువు టీపీసీసీ ఉపాధ్యక్షుడు హర్కార వేణుగోపాల్ నచ్చచెప్పడంతో తిరిగి ఆయన కాంగ్రెస్‌లో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఎల్ఐసీ ఏజెంట్లను

కలిసిన మక్కాన్‌సింగ్



ఎల్ఐసీ ఏజెంట్‌తో మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని ఎల్‌ఐసీ కార్యాలయంలో మంగళవారం ఏజెంట్లను రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదానీ, అంబానీలకు కట్టబెట్టిన ఎల్‌ఐసీ ప్రైవేటుపరం కానవ్వబోమన్నారు.తనను ఆశీర్వ దించి, చేతి గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

బీఆర్ఎస్ కార్పొరేషన్ మైనార్టీ సెల్ యువజన విభాగం అధికార ప్రతినిధిగా పట్యాల తాజ్

నవతెలంగాణ-గోదావరిఖని:
బీఆర్‌ఎస్ కార్పొరేషన్ మైనారిటీ సెల్ యువజన విభాగం అధికార ప్రతినిధిగా పట్యాల తాజ్ నియమితుల య్యారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం ఆయనకు బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నియా మకపు ఉత్తర్వులను అందజేశారు. రామ గుండం నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.



నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న కోరుకంటి చందర్

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



పూల మాల వేస్తున్న నాయకులు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
8వ కాలనీలోని తెలం గాణ చౌరస్తాలో కాం గ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వ ర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి అయినటువంటి ఇందిరాగాంధీ ఈ దేశానికి ఏనలేని సేవలు చేశారని ఇందిరమ్మ ఇండ్లు, తొమ్మిది రకాల వస్తువులు,పేదలకు భూములు వంటివి ఎన్నో చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి.హరిహరన్, దేవనపల్లి చక్ర పాణి,మర్కా రాజు, అరుణ్,సాగర్,శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ-జూలపల్లి
మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గరీబీ హఠావో అనే నినాదం తీసుకొని నిరుపేదలకు ఇండ్లు, కుడు, గుడ్డ ఉండాలని కోరుకున్నారని నాయకులు అన్నార. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లోక జలపతిరెడ్డి, శంకరయ్య శ్రీనివాస్, కోరేపు సంపత్‌లు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పచ్చటి తెలంగాణలో కాంగ్రెస్ చిచ్చుపెట్టాలని చూస్తోంది

చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్



నవతెలంగాణ - చొప్పదండి

పచ్చటి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చిచ్చుపెట్టాలని చూస్తున్నదని చొప్పదండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్ అన్నారు. చొప్పదండి పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని చొప్పదండి. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. విపక్షాలకు, తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఎప్పటినుంచో చెప్తున్నారని, ప్రతిపక్ష నేతలైన రేవంత్ రెడ్డి, బండి సంజయ్, అరవింద్, ఈటల రాజేందర్ మాటలు చేతలు ఏం మాత్రం బాగా లేవని విమర్శించారు. ఈ విద్వేష ధోరణి సమాజాన్ని విషపూరితం చేస్తున్నదన్నారు. ప్రజల మనసు కలుషితం అవుతున్నదని, తెలంగాణకు మంచిది కాదని కెసిఆర్ ఎప్పటినుంచో అంటున్నారని, అది ఇవాళ నిజమైందని అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసింది ఒక కాంగ్రెస్ కార్యకర్త అన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్, బిజెపి నేతలు విచ్చలవిడిగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటమి తప్పదని అర్థమై నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ మల్లారెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

వీణవంకలో 23మంది బైండోవర్

నవతెలంగాణ - వీణవంక : త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలల్లో భాగంగా వివిధ కేసుల్లో ఉన్న నిందితులను 23 మందిని తహసీల్దార్ తిరుమల్ రావు ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్లు వీణవంక ఎస్సై ఎండీ ఆసీఫ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

ప్రణవ్‌కు సేవా దళ్ నాయకుల సన్మానం



నవతెలంగాణ - హుజూరాబాద్ : కాంగ్రెస్ హుజూరాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌ను కాంగ్రెస్ సేవా దళ్ నాయకులు సోమవారం రాత్రి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూరకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా దళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధు, ఉపాధ్యక్షులు బుధవారపు శ్రీకాంత్ ఉన్నారు.

కాసింపేటలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ - గన్నేరువరం : కాసింపేట మానసా దేవి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ప్రచారం ప్రారంభించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ హ్యాట్రిక్ సాధించడం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ప్రతి నాయకులు, కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. అనంతరం గడపగడపకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు, అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప వెంకన్న, ఎలేటి చంద్రారెడ్డి, గ్రామ అధ్యక్షులు కర్నే చంద్రయ్య పాల్గొన్నారు.

బహుజనులందరూ ఏకం కావాలి

- బీఎస్పీ అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్
- పార్టీ కార్యాలయము ప్రారంభం



నవతెలంగాణ - జమ్మికుంట : బహుజనులందరూ ఏకమై బీఎస్పీకి ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని బీఎస్పీ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఆ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఆ పార్టీ అభ్యర్థిగా పల్లె ప్రశాంత్ గౌడ్ పేరును ప్రకటించినందుకు, స్థానిక గాంధీ చౌరస్తాలో బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనులందరూ నన్ను అక్కున చేర్చుకొని మంచి మెజార్టీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వాసాల రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య జిల్లా కార్యదర్శి మొగులయ్య జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న జిల్లా ఇన్చార్జి మేకల రవీందర్, ఆకిన పెల్లి శిరీష ,కొంగల కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా చైర్పర్సన్ రాధిక జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - హుజూరాబాద్ : హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక జన్మదిన వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమె మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ సామాగ్రి చేరవేత



నవతెలంగాణ - హుజూరాబాద్

త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి ఇవ్వాల్సిన ఎన్నికల శిక్షణ సామాగ్రి మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తహసీల్దార్ బి.విజయకుమార్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం పీఓఏపీవోలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభం కాగా వారికి శిక్షణ ఇవ్వడం కోసం మోడల్ వీవీ ప్యాట్‌లు వివిధ శిక్షణ సామాగ్రిని జిల్లా కేంద్రాల నుంచి రాగా వాటిని భద్రపరచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య ఎంఈఓ నరసింహారెడ్డి, కిషన్ రావు ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 200మంది చేరిక



నవతెలంగాణ - గన్నేరువరం :దశాబ్ద కాలంగా అనేక హామీలు ఇచ్చి నిరుపేదల సంక్షేమాన్ని మరచి, ఏ పథకాన్నీ పూర్తిస్థాయిలో అమలు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో పారదోలాలని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పారువెల్ల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కవ్వంపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఏ ఒక్క పని గ్రామాలలో పూర్తి చేయలేదని అన్నారు. రైతులకు గతంలో లభించే ఏ ఒక్క సబ్సిడీ బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేయడం లేదని, రైతుబంధు పేరుతో పేద రైతులకు అన్యాయం చేసి పెద్ద రైతులకు ప్రభుత్వ ధనాన్ని దోచిపెడుతున్నారని ఆరోపించారు. పారువెల్ల గ్రామానికి కనీసం సరైన రోడ్డు లేదని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చెరువు మత్తడిపైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తారు రోడ్డు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను అసెంబ్లీకి పంపాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డీ, మాజీ సర్పంచ్ సంగు దేవయ్య, సర్పంచులు ముసుకు కర్ణాకర్ రెడ్డి, దుడ్డు రేణుక మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అపూర్వ ఆదరణ

హుజూరాబాద్ అభ్యర్థి ఒడితల ప్రణవ్



నవతెలంగాణ - జమ్మికుంట : హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి అపూర్వ ఆదరణ ఉందని, తాము ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నాం.. మీరు ముందుకు వెళ్లండి అంటూ ప్రోత్సహిస్తున్నారని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట మాజీ ఎంపిటిసి కనకాలమ్మ పాపిరెడ్డి తోపాటు వారి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్ సమక్షంలో మంగళవారం ఆబాది జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పత్తి కృష్ణారెడ్డి నాయకులు కసుబోసుల వెంకన్న, సుంకరి రమేష్, సలీం, ఎండి ఇమ్రాన్ ఉన్నారు.

గులాబీ కండువా కప్పుకున్న గొల్లపల్లి యువత



నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపి పార్టి కి చెందిన నాయకులు , యువకులు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మల్లెత్తుల అంజయ్య ఆధ్వర్యంలో మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో సాధారణ కుటుంబాలకు సైతం న్యాయం చేసే విధంగా ఉందన్నారు. రసమయి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించడానికి కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పింగిలి నరేందర్ రెడ్డి, గొల్లపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్మెర రాంరెడ్డి, వచ్చునూర్ ఎంపిటిసి కనకం కొంరయ్య, గ్రామ ఉపసర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, నాయకులు వెన్నం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ నియోజకవర్గం సింగాపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్, బిజెపి లోని సుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు మంగళవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి బండ శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని చాలామంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. హుజురాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మూడోసారి కూడా తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందన్నారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సింగపూర్ గ్రామ అధ్యక్షుడు ఇజ్జగిరి కుమార్, ఉప సర్పంచ్ రాసమల్ల అశోక్, నాయకులు ఇజ్జగిరి రాకేష్ ,పెద్దవేన అశోక్, నీరెడ్డి రవి, వీరస్వామి, రవి రాజులతో పాటు మరి కొంతమంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమ నిబంధనలు సక్రమంగా అమలవ్వాలి

నవతెలంగాణ - హుజురాబాద్ :ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనలు అధికారులు తప్పనిసరిగా పాటించాలని వాటిని అమలు చేయాలని హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హుజురాబాద్ ఆర్డీవో ఎస్ రాజు అన్నారు. మంగళవారం హుజరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతులలో ఎన్నికలు సక్రమంగా నిర్వహణ చేయడం పీవోల బాధ్యతని వారికి సహకరిస్తూ మిగతా ఉద్యోగులను చూసే బాధ్యత ఏపీఓలదన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు, కమిషనర్ సమ్మయ్య, మాస్టర్ ట్రైనర్లు మాధవరావు, కొండ సత్యం పాల్గొన్నారు.